BHARATH SAMACHAR DIGITAL

3, డిసెంబర్ 2025, బుధవారం భారత్ సమాచార్

మన్మోహన్ సింగ్ యూనివర్సిటీ ప్రారంభోత్సవం



భారత్ సమాచార్.నెట్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :
మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ ప్రారంభోత్సవం కోసం సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క సాయంత్రం 4:52 నిమిషాలకు కొత్తగూడెం హెలిప్యాడ్‌కు చేరుకున్నారు. రాష్ట్ర మంత్రులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీలు రామ్ సహాయం రఘురామారెడ్డి, పోరిక బలరాం నాయక్ అటవీశాఖ అభివృద్ధి చైర్మన్ పోదేం వీరయ్యతో పాటు స్థానిక ఎమ్మెల్యేలు కునంనేని సాంబశివరావు, పాయం వెంకటేశ్వర్లు, కోరం కనకయ్య, మట్టారాగమయీ, తెల్లం వెంకట్రావు, రామ్ దాస్ నాయక్, జారే ఆదినారాయణ తదితరులు ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఎస్పీ రోహిత్ రాజ్ కూడా స్వాగతించిన వారిలో ఉన్నారు. ఈ పర్యటన యూనివర్సిటీ ప్రారంభం సందర్భంగా జిల్లాలో ఉత్సాహభరిత వాతావరణాన్ని నింపింది.

© 2025 Bharath Samachar